

13, 14న నన్నయలో అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్

ప్రజాశక్తి-రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ అథ్లెటిక్స్ ఛాంపియన్‌సిప్ కం యూనివర్సిటీ జట్టు ఎంపికలు ఈ నెల 13 14 తేదీల్లో రాజమహేంద్రవరంలోని యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించినట్టు విసి ప్రొఫెసర్ వైఎస్.శ్రీనివాసరావు, స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ జి.సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ చరిత్రలో తొలిసారిగా ఈ పోటీలను క్యాంపస్‌లో నిర్వహించడం అభినందనీయమన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ టోర్నమెంట్ ఉభయ గోదావరి జిల్లాలోని కళాశాల నుంచి సుమారు 250 మంది క్రీడాకారులు 30 మంది నిర్ణేతలు పాల్గొన్నారని పేర్కొన్నారు. రన్నింగ్ జంపింగ్, త్రోయింగ్ మొత్తం 24 విభాగాలలో పురుషులు మహిళలకు ఈ పోటీలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు.

గోపిమూర్తిదే గెలుపు

- ఎంఎల్‌సి ఎన్నికల్లో ఘన విజయం
- మొదటి ప్రాధాన్యతా ఓట్లతోనే గెలుపు
- 9,165 ఓట్లను సాధించిన పిడిఎఫ్ అభ్యర్థి
- ప్రత్యర్థి నారాయణరావుపై 3,906 ఓట్ల మెజారిటీ



ఎన్నికల అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న గోపిమూర్తి



ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి ఉభయ గోదావరి ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో బొర్రా గోపిమూర్తికే గురువులు ఫస్ట్ ర్యాంకును ఇచ్చారు. మొదటి ప్రాధాన్యతా ఓట్లలోనే ఆయనకు ఘన విజయాన్ని అందించారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు సోమవారం కాకినాడ జెఎన్‌టియు ప్రాంగణలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ లైబ్రరీ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఎన్నికల పరిశీలకులు కె.హర్షవర్ధన్, రిటర్నింగ్ అధికారి, కాకినాడ కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, జెసి రాహుల్ మీనా, ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ ఎన్నికలో మొత్తం ఐదుగురు అభ్యర్థులు పోటీ పడ్డారు. 16,737 మంది ఓటర్లకు 15,494 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీటిలో 814 ఓట్లు చెల్లనివిగా అధికారులు ధ్రువీకరించారు. మిగిలిన 14,680 వ్యాలిడ్ ఓట్లలో విజయానికి అవసరమైన కోటా ఓట్ల సంఖ్య 7,341న గోపిమూర్తి తొలి రౌండ్‌లోనే అధిగమించి విజయాన్ని సొంత చేసుకున్నారు. రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి ఆయనకు ధ్రువపత్రాన్ని అందించారు. సమీప ప్రత్యర్థి నారాయణరావుపై 3,906 ఓట్ల మెజారిటీని గోపిమూర్తి సాధించారు.

విజయోత్సవ ర్యాలీ

లెక్కింపు పూర్తయిన వెంటనే పలువురు ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, యుటిఎఫ్ నాయకులు, పిడిఎఫ్ ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు జెఎన్‌టియుకె వద్దకు చేరుకున్నారు. పూలమాలలతో గోపిమూర్తికి ఘనంగా స్వాగతం పలికారు. జెఎన్‌టియుకె నుంచి భానుగుడి, కలెక్టరేట్ మీదుగా బైక ర్యాలీతో యుటిఎఫ్ హోమ్‌కు చేరుకున్నారు. పిడిఎఫ్ జిందాబాద్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.



నాయకుల అభినందన



ర్యాలీగా...

అభ్యర్థులకు వచ్చిన ఓట్లు

అభ్యర్థి పేరు	వచ్చిన ఓట్లు
బొర్రా గోపిమూర్తి	9165
జి.నారాయణరావు	5259
పులుగు దీపక్	102
కవల నాగేశ్వరరావు	73
నిమ్మల వెంకటలక్ష్మి	81



విజయోత్సవ సభలో మాట్లాడుతున్న గోపిమూర్తి

ఇది అందరి విజయం

గోపిమూర్తి విజయోత్సవ సభలో వక్తలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

టీచర్స్ ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి విజయానికి అనేక మంది ఎంతో కష్టి చేశారని ఇది అందరి విజయం అని పలువురు వక్తలు అన్నారు. స్థానిక యుటిఎఫ్ హోమ్‌లో సోమవారం గోపిమూర్తి విజయోత్సవ సభ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అన్నారం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడారు. గోపిమూర్తి విజయం వెనక యుటిఎఫ్‌తో పాటు అనేక ప్రజా, కార్మిక సంఘాలు నిరంతరం పని చేశాయన్నారు. పిడిఎఫ్‌గా ఇది హ్యాట్రిక్ విజయం అని తెలిపారు. ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ పక్షాన ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో పిడిఎఫ్ తరపున రాష్ట్రంలో ప్రజా సమస్యలపైనా గళం విప్పుతామని స్పష్టం చేశారు.

విజయం సాధించిన గోపిమూర్తి మాట్లాడుతూ ఈ ఏడాది యుటిఎఫ్ స్వర్ణోత్సవాల వేళ ఈ విజయం మరువలేనిదన్నారు. కొంత మంది కార్పొరేట్ అభ్యర్థులు ప్రలోభాలకు గురిచేసినప్పటికీ మెజారిటీ ఓటర్లు తన వైపు నిలబడి భారీ విజయాన్ని అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా పిడిఎఫ్‌ను ఢీకొట్టే అభ్యర్థులు ఉండబోరని మరోసారి నిరూపించారన్నారు. పెద్దల సభలో ప్రజా సమస్యలపై నిరంతరం గళం విప్పుతానని హామీ ఇచ్చారు. నీతికి నిజాయితీకి పట్టం కట్టిన ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. మార్చిలో జరగబోయే పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానాన్ని కూడా తిరిగి మనమే సాధించాలని పిలుపునిచ్చారు. సభకు అధ్యక్షత వహించిన అన్నారం మాట్లాడుతూ ఇదొక చారిత్రక విజయం అన్నారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు చిట్టిబాబు మాట్లాడుతూ ఈ విజయం సామాన్య విజయం కాదన్నారు. కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం రాష్ట్ర నాయకులు మాణిక్యం, సుందరయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు పిడిఎఫ్ ఎంఎల్‌సిలు నిరంతరం పనిచేస్తున్నారన్నారు అటువంటి వ్యక్తులను శాసన మండలికి పంపించడం అందరి బాధ్యత అన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ గోపిమూర్తి విజయం సాధించిన తర్వాత యుటిఎఫ్ కి మరింత బాధ్యత పెరిగిందన్నారు. హ్యాట్రిక్ విజయాన్ని సాధించిన ఆయనకు అభినందనలు తెలిపారు. ప్రజాస్వామ్యం పట్ల నమ్మకం ఉన్న వారందరూ ఈ విజయంలో భాగస్వామ్యం పొందారన్నారు. ప్రజా ఉద్యమం కోసం పనిచేసే వారికి యుటిఎఫ్ ఎప్పుడూ సహకారం అందిస్తుందన్నారు. తొలుత అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంఎల్‌సిలు ఐవి, గోపిమూర్తి, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ఎస్.జ్యోతిబసు, కాకినాడ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నగేష్, టి.చక్రవర్తి, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై గళం విప్పుతా...

మీడియాతో గోపిమూర్తి

ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చిన తాను ఇక నుంచి ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలపై, ప్రజా సమస్యలపైన శాసన మండలిలోనూ గళం విప్పుతానని ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి తెలిపారు. సోమవారం కౌంటింగ్ పూర్తయిన తరువాత ఆయన జెఎన్‌టియుకె ఆవరణలో మీడియాతో మాట్లాడారు. కార్పొరేట్ అభ్యర్థులు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా గురువులు నిజాయతీకే పట్టం కట్టారన్నారు. భారీ మెజారిటీని అందించి ప్రజాస్వామ్య విలువల్ని కాపాడినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఇప్పటికే వివిధ ఉపాధ్యాయ సమస్యల పరిష్కార కోసం తాను అనేక పోరాటాలు చేశానని, భవిష్యత్తులో తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానన్నారు. ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ టీచర్లకి సంబంధించి జిఒ 3ని సుప్రీంకోర్టు కొట్టి వేసిందన్నారు. దానికి చట్టబద్ధత కల్పించేలా ఎన్నికల్లో ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. దానిని అమలు చేయాలన్నారు. కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రటాక్ట్ లెక్చరర్స్‌ను వెంటనే క్రమబద్ధీకరించాలన్నారు. గెస్ట్ లెక్చరర్లు, అధ్యాపకేతర సిబ్బందికి మినిమం టైమ్స్ స్కేల్ అమలు చేయాలన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లను తొలగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని వాటిని తక్షణం విరమించుకోవాలని కోరారు. సమాజాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న విద్యా రంగానికి ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదని విమర్శించారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో గురువుల సంక్షేమానికి నిధులు కేటాయించట్లేదన్నారు. వారికి ప్రభుత్వ ఉపాధ్యాయుల మాదిరిగానే సెలవులు, టైం స్కేల్‌ను అందించాలన్నారు. వారికి హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ప్రజల పక్షాన శాసనమండలిలో తన గొంతును వినిపిస్తానని తెలిపారు. బోధనేతర పనులను నిలిపేయాలన్నారు. నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించకుండా కంప్యూటర్ ఆపరేటర్‌ను ఇవ్వకుండా ఉపాధ్యాయులతో ఈ పనులు చేయించడం తగదన్నారు.





ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ పి.ప్రశాంతి

ప్రజల నుంచి 178 అర్జీల స్వీకరణ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ మీకోసం కార్యక్రమంలో కలెక్టర్ పి.ప్రశాంతి ప్రజల నుంచి 178 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను క్షుణ్ణంగా పరిశీలలించి పరిష్కరించాలని చెప్పారు. ప్రజలు అందచేసే అర్జీలలో అత్యధిక శాతం మండల స్థాయిలోనే పరిష్కారం లభిస్తుందని, అర్జీలను అందజేసేందుకు వ్యయ ప్రయాసలకోర్చి కలెక్టరేట్ వద్దకు రావద్దని అర్జీదారులకు సూచించారు. జిల్లాలో నిర్వహించే రెవెన్యూ సదస్సులకు స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులకు తెలియజేయాలన్నారు. మండల స్థాయి ప్రత్యేకాధికారులు సమావేశాలు హాజరవ్వాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో ఉన్న కార్యాలయాలు పాఠశాలలు, అంగన్‌వాడీ, సచివాలయాలను సందర్శించి సమస్యలను అవగాహన చేసుకొని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 12వ తేదీతో ఎన్నికల కోడ్ ముగియనున్న దృష్ట్యా, జిల్లాలో చేపట్టిన రహదారులు ఇతర అభివృద్ధి కార్యక్రమాల సమాచారాన్ని ముందుగానే ప్రజా ప్రతినిధులకు తెలియజేసి తప్పనిసరిగా ప్రారంభోత్సవానికి ఆహ్వానించాలన్నారు. త్వరలో నిర్వహించే దిశ సమీక్ష సమావేశానికి సంబంధించి శాఖలవారీగా చేపట్టి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల సమాచారాన్ని పూర్తి స్థాయి నివేదికలతో సిద్ధం చేయాలన్నారు. ఈ నెల 1న సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం షెడ్యూల్ విడుదల చేసిందని, సాగునీటి సంఘాల ప్రాదేశిక నియోజకవర్గాలకు 14న ఎన్నికలు జరుగుతాయన్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ అధికారులు ఎన్నికల ప్రక్రియకు సంబందించి సిద్ధంగా ఉండాలన్నారు. త్వరలో ఏర్పాటు చేయనున్న దిశ సమావేశానికి సంబంధించి సంబంధిత అధికారులు సమగ్ర సమాచారాన్ని నివేదిక రూపంలో సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, డిఆర్ఒ టి.సీతారామమూర్తి, కెఆర్ఆర్‌సి ఎస్‌డిసి ఎస్.భాస్కర్ రెడ్డి, డిఎల్‌డిఒ పి.వీణా దేవి పాల్గొన్నారు.

ఈ భారాలు మోసేదెలా..?

- ఎఫ్‌పిపిసిఎ పేరిట అదనపు వసూళ్లు
- ఒక్కో బిల్లుపై పై రూ.100 నుంచి
- రూ.400 వరకూ భారం

ఉంగరాల శాంతి సరస్వతి రాజమండ్రిలో నివాశం ఉంటుంది. ఇంటికి నవంబర్ నెలలో రూ.580 కరెంటు బిల్లు చెల్లించింది. డిసెంబర్ నెల విద్యుత్ బిల్లు ఏకంగా రూ.941 రావడంతో అవాక్కైంది. డిసెంబర్ నెలలో 117 యూనిట్లకు ఎనర్జీ ఛార్జి రూ.486.69, ఫిక్స్‌డ్ ఛార్జి రూ.30, కస్టమర్ ఛార్జి రూ.45, ఇడి ఛార్జి రూ.7.02 మొత్తంగా రూ.568.69 అయ్యింది. అయితే ఇదే బిల్లులో ఎఫ్‌పిపిసిఎ 397.22, ఎఫ్‌పిపిసిఎ-2 రూ.82 రెండూ కలిపి అదనంగా రూ.479.22 పడింది. గవర్నమెంట్ సబ్సిడీ రూ.106 పోను మొత్తంగా ఈ నెల బిల్లు రూ.941 వచ్చింది. వాడుకున్న కరెంటుకు సంబంధించి రూ.568 బిల్లుకాగా ఎప్‌పిపిసిఎ సర్‌ఛార్జీల పేరిట అదనంగా రూ.479.22 వసూలు చేయడంతో ఆందోళన చెందుతుంది. వాడకం ఛార్జీల కంటే సర్ ఛార్జీలు ఎక్కువ అయ్యిపోయాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తుంది.



NAME KAMUJUDHANA .
ADDR 71-16-2POLICE QUATER.
CAT :1 PH :1
SCAT : LT Domestic - Domestic
CONTRACTED LOAD 3.0KW
CONNECTED LOAD 3.0KW
MNo 5641019 MF:1.0

READING	MONTH	STS
PRES KWH	9714 06-12-2024	1
PREV KWH	9597 07-11-2024	1
AVG UNITS		217
BILLED UNITS		117
RMD		1.34KVA

ENERGY CHRG	486.69
FIXED CHRG	30.00
CUST CHRG	45.00
ED	7.02
SURCHARGES	0.00
ED INT	0.06
TRUEUP CHRG	0.00
FPPCA CHRG	397.22
FPPCA2 CHRG	82.00
SHORTFALL	0.00
ACD SURCHRG	0.00
FAN INSTAL	0.00
ADJ AMOUNT	0.00
LOSS/GAIN	0.01
BILL AMOUNT	1048.00
GOVT SUBSIDY	106.00
BILL AFT SUB	942.00
ISD-TDS :	0.00
ARREARS	
BEF 01/04/24	0.00
AFT 01/04/24	-0.01

NET BILL 941.99
DUE DATE 20-12-2024
DISC DATE 05-01-2025

E&OE For AAO/ERO
SD AVAILABLE 600
ACD TO PAY 0.0

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కోనాల రామకృష్ణ బిక్కవోలులో నివాసం ఉంటున్నాడు. ఆయనకు నవంబర్ బిల్లులో 252 యూనిట్లకు రూ.1,442 వచ్చింది. ఇందులో ఎఫ్‌పిపిసిఎ-2 ఛార్జి రూ.84 వేశారు. శీతాకాలం కావడంతో నవంబర్‌లో కరెంటు వాడకం తగ్గించారు. 203 యూనిట్లు వాడారు. దీనికి సంబంధించి డిసెంబర్‌లో రూ.1,176 బిల్లు వచ్చింది. ఇందులో ఎఫ్‌పిపిఎ ఛార్జి పేర రూ.106.36, ఎఫ్‌పిపిసిఎ -2 పేర మరో రూ.89 వసూలు చేశారు. వాడుకున్న దానికంటే అదనంగా రూ.195 చెల్లించాల్సి వచ్చిందని వాపోయాడు. రామకృష్ణ, శాంతి సరస్వతిలకే కాదు ఇలా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా సుమారు 18.58 లక్షల వినియోగదారులపై సర్‌ఛార్జీల భారం పడింది.

ఎన్నికల సమయంలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎట్టి పరిస్థితుల్లోనూ కరెంట్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చారు. కాని అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే సర్‌ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీల పేరిట ప్రజలపై భారాన్ని మోపారు. నవంబర్‌లో ఎఫ్‌పిపిసిఎ పేరిట మాత్రమే అదనపు ఛార్జీ పడగా డిసెంబర్‌లో వచ్చిన బిల్లులో ఎఫ్‌పిపిసిఎతో పాటూ ఎఫ్‌పిపిసిఎ-2తో అదనపు వసూళ్లు చేస్తున్నారు. ఇదేంటి అని ప్రశ్నిస్తుంటే బదులిచ్చే నాధుడే కరువవుతున్నారు. శీతాకాలం నేపథ్యంలో విద్యుత్ వాడకం గణనీయంగా తగ్గింది. అయినప్పటికీ డిసెంబర్ నాటి కరెంట్ బిల్లుల్లో మాత్రం తగ్గుదల కనిపించలేదు. కారణం ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలే. విద్యుత్ యూనిట్ ధర పెంచకుండా సర్దుబాటు ఛార్జీల పేరుతో ఇలా అడ్డగోలుగా ప్రభుత్వం ప్రజలను దోచేస్తోంది. ఒక్కో బిల్లుపై ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలు రూ.100 నుంచి రూ.400 వరకూ వేస్తున్నారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విద్యుత్ వినియోగదారులపై రూ.18 కోట్ల నుంచి రూ.74 కోట్ల వరకూ భారం పడనుంది. ఇప్పటికే ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సర్‌ఛార్జీల భారం మూలిగేనక్కపై తాటిపండు పడ్డ చందాన ఉంది.

పెంచబోమని చెప్పి భారాలు వేస్తున్నారు

కరెంట్ బిల్లులు పెంచబోమని ఎన్నికల సమయంలో చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లోనే కరెంటు ఛార్జీల భారం వేయడం చాలా దారుణం. సర్‌ఛార్జీల పేర ఇలా భారాలు వేయడం తగదు. వెంటనే సర్ ఛార్జీని రద్దు చేయాలి.

- కర్రి అచ్చిరెడ్డి, బలబద్రపురం

ఈ నెల రూ.139 అదనంగా వచ్చింది

ప్రతి నెలా 210 నుంచి 230 యూనిట్లు విద్యుత్ వినియోగిస్తున్నాము. ఆర్యాపురంలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నాము. సర్వీసు నెం.143202220 4007877 సర్వీసు నెంబరుకు గత నెల రూ.950నుంచి రూ.1100 వరకూ బిల్లు వచ్చేది. ఈ నెల రూ.1239బిల్లు వచ్చింది. గత నెలతో పోల్చితే విద్యుత్ వినియోగం పెరగలేదు. అయినప్పటికీ సుమారు రూ.150 అదనంగా బిల్లు వచ్చింది.

- బి.రాజేశ్వరి, గృహిణి, రాజమండ్రి




వినియోగం తగ్గినా అదనంగా బిల్లు

ప్రతి నెలా సుమారుగా 100 యూనిట్లు విద్యుత్‌ను వినియోగిస్తుంటాము. గోకవరం బస్టాండ్ వద్ద చిరువ్యాపారం చేసుకుంటూ జీవని సాగిస్తున్నాం. మా సర్వీసు నెం.1432022204103839 నెంబరుకు గత నెల 99 యూనిట్లు విద్యుత్ వినియోగించగా రూ.1044 కరెంటు బిల్లు జారీ చేశారు. ఈ నెల 93 యూనిట్లు మాత్రమే విద్యుత్ వినియోగించినప్పటికీ రూ.1077 బిల్లు జారీ చేశారు. 6 యూనిట్లు విద్యుత్ వినియోగం తగ్గినప్పటికీ రూ.67 బిల్లు అదనంగా వచ్చింది.

బివి.పద్మావతి, చిరు వ్యాపారి, గోకవరం బస్టాండ్,

కార్టూ'నిజం'



సమస్యలపై ఇంజినీరింగ్ వర్కర్స్ ర్యాలీ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

వేతనాలు పెంచాలని, దీర్ఘకాలికంగా ఉన్న తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్లు సమ్మె నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమాదుల ఏసుబాబు, రాష్ట్ర సహాయ కార్యదర్శి బుంగా యేషయా రాజు తెలిపారు. సోమవారం నగరంలో ఉద్యోగులు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 25 ఏళ్ల నుంచి ఇంజినీరింగ్ కార్మికులు దుర్లభమైన జీవితాన్ని గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కనీసం వేతనం చెల్లించకపోవడం వల్ల బతుకు భారంగా మారిందని అన్నారు. ప్రస్తుతం జీతం రూ.15000 అయితే చేతికి వచ్చేది మాత్రం రూ.13,037 వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, పిల్లల పైచదువులకు ఫీజులు కట్టాలని, ఈ జీతంతో ఎలా బతకాలని వారు ప్రశ్నించారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా తమ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. టెక్నికల్ వర్కర్లకు రూ.29,200, నాన్ టెక్నికల్ వర్కర్లకు రూ.24,500 జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 15 ఏళ్లకు పైబడిన కార్మికులను క్రమంబద్ధీకరించాలని కోరారు. విధి నిర్వహణలో మృతి చెందిన కార్మికునికి రూ.10 లక్షలు, వారి కుటుంబంలో ఒకరిక ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అంగవైకల్యం పొందిన వారికి రూ.5 లక్షలు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించని పక్షంలో సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. దీనిపై సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు కొటాని ముకుందరామ్, జి.నరసింహమూర్తి, అధ్యక్షుడు సిరికి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పాలిక బాల భవాని కుమార్, ఉపాధ్యక్షుడు మందనక్క సాయి, కోశాధికారి బొక్కా శ్రీను, వాక రవీంద్ర, గల్లి గణేష్, కొమ్ముబోయిన ఎల్లరామ్, లేవూరి రాఘవ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్

12 నుంచి రెవెన్యూ గ్రామ సదస్సులు

ప్రజాశక్తి - సీతానగరం

మండలవ్యాప్తంగా భూ వివాదాల పరిష్కారం కోసం డిసెంబర్ 12 నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు సీతానగరం తహశీల్దారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామస్థాయిలో భూతగాదాలు, రీ సర్వే అవకతవకలు పరిష్కరించడానికి జనవరి 8వ తేదీ వరకూ గ్రామాల వారీగా సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. తహశీల్దారుతోపాటు ఆర్ఐ, విఆర్ఒ, మండల సర్వేయర్, అధికారుల సమక్షంలో భూ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం ఆదేశించింది. ప్రతి మండలానికీ డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణాధికారిగా గ్రామ సభల ద్వారా భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా సభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

జీవిత బీమా ఏజంట్ల మహా ధర్నా

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జీవిత బీమా సంస్థ ఏజెంట్ల మనుగడకు భంగం కలిగించే విధంగా యాజమాన్యం తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా అఖిల భారత జీవిత బీమా ఏజంట్ల సమాఖ్య పిలుపు మేరకు సోమవారం మోరంపూడి ఎల్ఐసి రాజమండ్రి డివిజనల్ ఆఫీసు వద్ద సోమవారం మహా ధర్నా నిర్వహించారు. సుమారు మూడు వేలమంది ఏజెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజమండ్రి డివిజనల్ అధ్యక్షుడు రావుల మాధవరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మాధవరావు మాట్లాడుతూ జీవిత బీమా సంస్థ ఉన్నతికి దోహదపడిన దేశంలోని 14 లక్షల మంది ఏజెంట్ల మనుగడకు నష్టం కలిగించే విధంగా యాజమాన్యం ప్రవర్తించడం సరికాదన్నారు. పాలసీదారుల ప్రయోజనాలకు ఇబ్బందులు వస్తాయన్నారు. భారతీయ జీవిత బీమా సంస్థ సెప్టెంబర్ 30 వరకు అమలులో ఉన్న పాలసీలు అన్నిటిని క్లోజ్ చేసి అక్టోబర్ ఒకటో తేదీ నుంచి కొత్త పాలసీలను ప్రవేశ పెట్టినట్టు తెలిపారు. అందులో ఏజెంట్లకు కస్టమర్లకు ఇబ్బంది కలిగించే విషయాలను పొందు పరిచారన్నారు. అక్టోబరు ఒకటి నుంచి చేస్తున్న తమ ఆందోళనను పట్టించు కోవడం లేదని విమర్శించారు. ఈ ధర్నాలో వంగా త్రిమూర్తులు, దొరబాబు, సాంబమూర్తి, పిండి రెడ్డమ్మ, అరవింద్, వేమూరి శ్రీనివాస్, పివిఎస్.కృష్ణారావు, గండిబోయిన శ్రీనివాసరావు, పట్నాల సుధాకర్, ఆదిమూలం సాయిబాబు పాల్గొన్నారు.



మహా ధర్నాలో పాల్గొన్న ఎల్ఐసి ఏజెంట్లు

నేరాలు ఘోరాలు

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మహిళ అదృశ్యమైన ఘటనపై సోమవారం పోలీసులు పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇవి.. నగర పంచాయతీ పరిధిలోని రాయుడు పాలెం చెందిన బొక్కా విజయ రాజు తల్లి వెంకటరమణ అనారోగ్యంతో బాధపడుతోంది. రెండు రోజుల క్రితం ఆమె ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె కోసం బంధువులు ఇళ్లలో వెతికిన ఆచూకీ తెలియలేదని ఆమె కుమారుడు విజయ రాజు పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్ఐ డి.జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గొల్లప్రోలు

పెట్రోలు పోసుకుని నింపంటించుకున్న వ్యక్తి కాకినాడ జిజిహెచ్‌లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని చేబ్రోలు గ్రామానికి చెందిన తోట త్రిమూర్తులు(30) మానసిక వ్యాధితో బాధ పడుతున్నాడు. అందుకు మందులను వాడుతున్నాడు. 20 రోజులుగా మందులను వాడటం మానేశాడు. దీంతో మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్నాడు. ఈ నేపథ్యంలోనే ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో అతడు పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. వెంటనే ఆతనిని కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతున్న నేపథ్యంలోనే అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రామకృష్ణ తెలిపారు.

800 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధి మామిడాడ గ్రామంలో సోమవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ కెవివిడి.అర్జునరావు తెలిపారు. అలాగే ఒక వ్యక్తి నుంచి 11 అక్రమ మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో జరిమానాలు, జైలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు, ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదు చేసిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 12 మందికి రూ.10 వేలు చొప్పున ప్రత్తిపాడు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కాటం భాను జరిమాన విధించారని సిఐ సిఐ సూర్యఅప్పారావు తెలిపారు. అలాగే మరో ఇద్దరికి 7 రోజులు చొప్పున జైలు శిక్షను విధించారని తెలిపారు. ఎవరైనా మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే కేసులు తప్పవని ఆయన హెచ్చరించారు.

గుర్తు తెలీని వ్యక్తి మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు-కొవ్వూరు రైల్వే స్టేషన్ల మధ్య ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం చేసుకున్నట్లు జిఆర్‌పి హెచ్‌సి శ్రీనివాసరావు తెలిపారు. మృతదేహాన్ని కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతుడు కుడి చేయిపై ఈశ్వర్ అనే పచ్చబొట్టు ఉందని, కుడిచేయి జబ్బ మీద త్రిశూలం, నాగుపాము, డమరుకం గుర్తులు కలిగిన పచ్చబొట్టు ఉన్నాయని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తాడేపల్లిగూడెం జిఆర్‌పి హెచ్‌సి తెలిపారు. మృతుని వివరాలు తెలిస్తే 9490617090, 9948010061 నంబర్లకు ఫోన్ చేసి తెలపాలని సూచించారు.

గ్రాడ్యుయేట్స్ ఓట్ల నమోదు ముగింపు

ప్రజాశక్తి-పెరవలి

గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఓట్ల నమోదు సోమవారంతో ముగిసిందని తహశీల్దారు డి.అచ్యుతకుమారి తెలిపారు. మండలంలో 12వ తేదీ నుంచి ఆయా గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ పరమైన భూ సమస్యలు చేర్పులు మార్పులు రీ సర్వే అవకతవకలు హెచ్చుతగ్గులు అడంగల్ మార్పులు పూర్వార్జితానికి సంబంధించిన భూముల్లో తేడా, వారసత్వ భూ సమస్య అన్ని రకాల భూ సమస్యలపై ఫిర్యాదులు తీసుకుంటామన్నారు. ఇప్పటివరకు 1,734 మంది ఓటర్లు నమోదు కాగా నూతన అప్లికేషన్స్ 240 సోమవారం సాయంత్రం వరకు వచ్చినట్లు తెలిపారు.

ఘనంగా సోనియా పుట్టిన రోజు

ప్రజాశక్తి-కడియం

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ పుట్టినరోజును పార్టీ రాజమహేంద్రవరం రూరల్ ఇన్‌ఛార్జి తడాల కొండరాజు ఆధ్వర్యంలో వీరవరంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి చిన్నారులకు పంపిణీ చేశారు. సోనియాగాంధీ ఆరోగ్యం కోసం ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కొండరాజు మాట్లాడుతూ దేశంలోని పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఆశయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎస్ రాజు, పల్ల వీరభద్రరావు, నాగిరెడ్డి వెంకటేశులు, ఎస్.ఫిలిప్, సిహెచ్.ప్రేమ్, బి.విక్టర్ పాల్, కె.మోహన్ పాల్గొన్నారు.

కడియం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కడియం

బొమ్మూరు డైట్ కాలేజీలో ఆరు విభాగాల్లో నిర్వహించిన జాతీయ కళా ఉత్సవ్ 2024 పోటీల్లో కడియం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వి.గాయత్రి నాగదేవి జానపద గేయాల విభాగంలో ద్వితీయ స్థానం, జానపద నృత్యంలో వై.సత్యసాయి మోహన పవిత్ర తృతీయం, వాయిద్య సంగీతంలో విభాగంలో షేక్ షరీన్ తతీయ, చిత్రలేఖనంలో షేక్ అబ్దుల్ రహీం కన్సొలేషన్ బహుమతులు గెలుచుకున్నారు. విద్యార్థులను వారికి శిక్షణ నిచ్చిన గొల్లపల్లి సత్యనారాయణను పాఠశాల హెచ్ఎం టి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు రఫీయుద్దీన్, రామకృష్ణంరాజు, శ్రీవెంకట దుర్గ, శరత్ బాబు, సువర్ణవేణి, సూరిబాబు అభినందించారు.

గోపిమూర్తి గెలుపుపై విజయోత్సవాలు

ఎంఎల్‌సి పిడిఎఫ్ అభ్యర్థి గోపిమూర్తి గెలుపుపై జిల్లావ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం ఎపిటిఎఫ్1938 నాయకులకు యుటిఎఫ్ నాయకులు స్వీట్లు పంచారు. యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎన్.రవిబాబు, ప్రకాశరావు, నగర శాఖ నాయకులు జివి.సుబ్బారావు, ఎం.నరేష్, తేజ, విజయకుమార్, నక్క నాగేశ్వరరావు, ఎపిటిఎఫ్ నాయకులు కెవివి సత్యనారాయణ, ఉదయ బ్రహ్మం, అప్పయ్య శాస్త్రి, లివింగ్‌స్టన్, తాతారావు పాల్గొన్నారు.

గోపాలపురం స్థానిక చెక్‌పోస్ట్ వద్ద విజయోత్సవం నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు ఎ.జానుబాబు, జి.వెంకటేశ్వరరావు, ఎం.నాగేశ్వరరావు, ఎలిపే వెంకటేష్, విఎస్ఆర్‌కెవి.ప్రసాద్, జి.రవి, ఎస్‌కె.ఇదయతుల్లా, సిహెచ్.సూర్యచంద్రం, జె.శ్రీనివాస్, పి.తేజ పాల్గొన్నారు.

చాగల్లు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాసమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి పి.రవివర్మ, అధ్యక్షులు ఎన్.రాధాకృష్ణ, ట్రెజరర్ వై.నాగరాజు, సిఐటియు నాయకులు కె.పోశమ్మ, ఆదాము, బుద్ధుడు, సుబ్బారావు పాల్గొన్నారు.

పెరవలి యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి.వెంకట రమణ, రాష్ట్ర కౌన్సిలర్ పివి.రాముడు, గౌరవాధ్యక్షుడు విఎన్‌వి.సత్యనారాయణ, అధ్యక్షుడు వి.సూర్య భాస్కర రెడ్డి, కె.మహేశ్వరరావు. టిసిహెచ్. సుమమ్, డివిఎస్ఆర్.తారాకృష్ణ, .గణపతి, షేక్ మస్తాన్, సిహెచ్.ఆదినారాయణ, వి.సుధీర్, పి.విజయకుమార్, పి.వినయ్ కుమార్, షేక్ సూరాసాహెబ్, పి.రామాంజనేయులు, జె.దుర్గాప్రసాద్, ఎం.శేఖర్‌రాజు, ఎన్.వెంకటేశ్వర రావు ఎ.విజయ హర్షం వ్యక్తం చేశారు.

నిడదవోలు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు గోపిమూర్తికి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులకు స్వీట్స్ పంచారు.

తాళ్లపూడి పరస పద్మ రాజారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సంబరాలు చేసుకునే స్వీట్లు పంచిపెట్టారు. మండల శాఖ గౌరవాధ్యక్షురాలు ఎం.రాజకుమారి, అధ్యక్షుడు బి.శంకర్, ప్రధాన కార్యదర్శి టి.క్రాంతి కుమార్, కోశాధికారి టి.వెంకటరమణ, జిల్లా కార్యదర్శి డి.మనోజ్ కుమార్, జిల్లా కౌన్సిలర్స్ బి.విజయబాబు, సిహెచ్‌వివి.శ్రీనివాస్, డి.రాము, మహిళా ఉపాధ్యాయిని కె.కృష్ణవేణి, సిహెచ్.అనితాపూర్ణిమ పాల్గొన్నారు.


తాళ్లపూడిలో స్వీట్లు పంచుతున్న ఉపాధ్యాయులు


చాగల్లులో ఉపాధ్యాయుల సంబరాలు


గోపాలపురంలో సంబరాలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు


నిడదవోలులో స్వీట్లు పంచుతున్న కెవిపిఎస్ నేత జువ్వల రాంబాబు

రైతులు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

రానున్న రెండు రోజుల్లో వర్షాలు కురుస్తానే వాతావరణ శాఖ హెచ్చరిక ఆదేశాల నేపథ్యంలో జిల్లాలో రైతులను అప్రమత్తం చేసినట్టు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. జాయింట్ కలెక్టర్ చిన్న రాముడుతో కలిసి సోమవారం కలెక్టర్ పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యం తడిసిపోకుండా అవసరమైన 10 వేల టార్పాలిన్లు సిద్ధంగా ఉంచినట్టు తెలిపారు. రైతుల వద్ద 600, బహిరంగ మార్కెట్లో 14 వేల టార్పాలిన్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోని 18 మండలాల్లో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 221 రైతు సేవా కేంద్రాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగంగా జిల్లాలో 2.30 మెట్రిక్ లక్షల టన్నులు ధాన్యం కొనుగోలు లక్ష్యానికి గాను, ఇప్పటివరకు 209 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రూ.467.30 కోట్ల విలువైన 2 లక్షల 03 వేల 256 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 25,365 మంది రైతుల నుంచి కొనుగోలు చేసినట్టు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 91 శాతం మంది రైతులకు 48 గంటల్లోపు రూ.420.63 కోట్లు వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసినట్టు తెలిపారు. తుపాను, వర్షాలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో రైతులకు ధాన్యం తడవకుండా టార్పాలిన్స్ అందించే దిశగా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. జిల్లాలో రైతుల నుంచి మిల్లులకు ధాన్యాన్ని తరలించేందుకు 2 వేల వాహనాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. మరో రెండు రోజుల్లో పదివేల మెట్రిక్ టన్నులు రైతుల నుంచి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇప్పటి వరకు 54 లక్షల గన్నీబ్యాగ్‌లను పిపిసి సెంటర్‌లకు అందించామన్నారు. అనంతరం ఉచిత ఇసుక సరఫరాపై మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఇసుక ర్యాంప్‌లో 24 గంటలూ సిసి కెమేరాలతో నిఘా ఉందన్నారు. ఇప్పటికే పనిచేయుని బోట్స్‌మెన్ సొసైటీలను రద్దు చేసినట్టు తెలిపారు. నిర్మాణాలకు అవసరమైన వారు ట్రాక్టర్ ద్వారా ఇసుకను తీసుకెళ్లవచ్చునన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ టి.రాధిక పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

భూముల అన్యాక్రాంతంపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

కలెక్టరేట్‌లో సోమవారం మున్సిపల్ కమిషనర్ కేతన గార్గ్, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడుతో కలిసి కలెక్టర్ పి.ప్రశాంతి పట్టణ ప్రాంతంలోని భూముల అన్యాక్రాంతంపై సమీక్ష నిర్వహించారు. ఆక్రమణలకు సంబంధించిన భూముల గుర్తింపు సమగ్ర వివరాలు అందచేయాలని పేర్కొన్నారు. గోపాలనగర్ పుంత పట్టాలు, ఇందిరా నగర్ 45వ వార్డు ఇరిగేషన్ స్థలం పట్టాలు, 46వ వార్డు శానిటోరియం పట్టాలు, సర్వే నెంబర్ 43/1, 43/2 , 47/1 , 48/2లో డంపింగ్ యార్డ్‌లకు చెందిన ఆక్రమణల గుర్తింపుపై ఆరా తీశారు. సర్వే, రెవెన్యు రికార్డుల ప్రకారం హక్కులు ఉన్నదీ లేనిదీ అధ్యయనం చేసి నివేదిక అందజేయాలన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి రెవెన్యు రికార్డులను పరిశీలించాలని, భూమి వర్గీకరణతో కూడిన సమగ్ర వివరాలు అందజేయాలని పేర్కొన్నారు. ఆర్ఒఆర్, 22 ఎ రికార్డులను పరిశీలించడం ద్వారా నివేదిక అందజేయాలన్నారు. వీటికి సంబంధించి ఎటువంటి ఆటంకం లేని వాటికీ మినహాయింపులు కల్పించడం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని ఆదేశించారు. ఆక్రమణలను తొలగించడం ద్వారా అర్హులైన వారికీ వేరొక చోట స్థల కేటాయింపు లేదా ఇంటి కేటాయింపు కోసం మునిసిపల్ కమిషనర్ ద్వారా ప్రతిపాదనలు పంపాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డిఆర్ఒ టి.సీతారామ్మూర్తి, ఆర్‌డిఒ ఆర్.కృష్ణ నాయక్, ఆర్ఎంసి టౌన్ ప్లానర్ ఆర్.కోటయ్య, కలక్టరేట్ ఎఒ మహ్మద్ ఆలీ పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ పి.ప్రశాంతి

పలువురికి మంత్రి దుర్గేష్ పరామర్శ

ప్రజాశక్తి - ఉంగ్రాజవరం, పెరవలి

ఉంగ్రాజవరం మండలంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సోమవారం పరామర్శించారు. పాలంగికి చెందిన ప్రగడ లక్ష్మీనారాయణ, మాదాసు నాగేంద్ర, వెలగదుర్రు గ్రామానికి చెందిన యాతం వెంకటేష్‌ల ఇళ్లకు వెళ్లి, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట వీరమళ్ల బాలాజీ, కె.సావరం సర్పంచ్ నార్ని రామకృష్ణ, ఎంపిటిసి కరుణాకర్, నిమ్మల సాంబమూర్తి తదితరులు ఉన్నారు.

పెరవలి మండలం మల్లేశ్వరం గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి, జనసేన నియోజవర్గ సీనియర్ నాయకులు కోటిపల్లి మురళీకృష్ణను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ సోమవారం పరామర్శించారు. ఆయన ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై కోలుకున్నారు. మంత్రి వెంట టిడిపి, జనసేన మండల అధ్యక్షుడు అతికాల రామకృష్ణమ్మ (శ్రీను), పిప్పర రవికుమార్, జనసేన ఎంపిటిసి కోటిపల్లి దేవికా రాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన స్మార్ట్ మీటర్ల ఏర్పాటు

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం మండలంలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు ప్రక్రియను సోమవారం ప్రారంభించారు. ఏర్పాట్లలో భాగంగా కేటగిరీ వారీగా వీటిని అమర్చుతున్నారు. కేటగిరీ నాలుగులో పంచాయతీలు, వీధి లైట్లు, దుకాణాలు, డ్రింకింగ్ వాటర్ ప్లాంట్లు, పాఠశాలలు, దేవాలయాలు, చర్చిలు, ప్రభుత్వ కార్యాలయాలకు వీటిని అమరుస్తున్నారు. మొత్తం 356 మీటర్లు మండలానికి కేటగిరీ నాలుగులో కేటాయించారు. వీటిని అమర్చే పనులను సీతానగరం పంచాయతీ పరిధిలోని చేపట్టారు. సోమవారం ప్రారంభమైన స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పనుల్లో 26 మీటర్లు కాంట్రాక్టు సిబ్బంది వీటిని అమర్చారు. సర్వీస్ కనెక్షన్‌కు అనుసంధానం చేసి, మీటర్ల యాక్టివేషన్ చేస్తున్నారు. ఆయా గ్రామాల పరిధిలో లైన్‌మెన్లు, లైన్ ఇన్స్పెక్టర్ల పర్యావేక్షణలో మీటర్లను అమర్చనున్నట్లు ఆపరేషన్స్ ఎఇ కట్టా చంద్రమోహన్ తెలిపారు.


స్మార్ట్ మీటర్లు అమరుస్తున్న విద్యుత్ శాఖ సిబ్బంది

గ్రామన్ బ్రిడ్జి వద్ద ఇసుక తవ్వతే చర్యలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

గ్రామన్ బ్రిడ్జి సమీపంలో ఇసుకను తీయరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ ఇసుకను తరలిస్తున్న బోట్స్‌పై నిఘా ఏర్పాటు చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి సీజ్ చేసినట్టు జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు తెలిపారు. సోమవారం ఆయన మైన్స్ ఎడి, ఇతర అధికారులతో కలసి స్థానిక రోడ్ కమ్ రైల్ బ్రిడ్జి సమీపంలోని దోబీ ఘాట్ వద్ద ఆకస్మిక తనిఖీ చేశారు. నిర్ధేశించిన ప్రదేశాల్లో కాక వంతెన సమీపంలో ఇసుకను తవ్వి తరలిస్తున్న బోట్స్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి నది ప్రాంతంలోని రైల్ కమ్ రోడ్డు, హేవలాక్, గ్రామన్ వంతెన సమీపంలో ఇసుకను తీయరాదనే నిబంధనలు ఉన్నప్పటికీ వాటికి విరుద్ధంగా అక్రమంగా ఇసుకను తవ్వి తరలిస్తున్న 18 బోట్స్‌ను సీజ్ చేసినట్టు తెలిపారు. కొందరు బోట్స్ మెన్ సొసైటీ వారు వారికి కేటాయించిన ప్రదేశాల్లో ఎక్కువగా నీరు ఉందని సాకు చెబుతూ నిబంధనలకు విరుద్ధంగా వంతెనల ప్రాంతాల్లో అక్రమంగా ఇసుక తవ్విన బోట్స్‌ను సీజ్ చేయడంతో పాటు వారిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు.


పరామర్శిస్తున్న వనిత, శ్రీనివాసరావు

మల్లిపూడి అచ్చిబాబుకు నేతల పరామర్శ

ప్రజాశక్తి-గోపాలపురం

దొండపూడి గ్రామ సర్పంచ్ మల్లిపూడి అచ్చిబాబు తండ్రి చంటియ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మాజీ హోమ్ మంత్రి, వైసిపి గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి తానేటి వనిత, రాజమండ్రి పార్లమెంట్ ఇన్‌ఛార్జి గూడూరు శ్రీనివాసరావు, జెడ్‌పిటిసి కె.లలిత, వైసిపి మండలాధ్యక్షుడు పోతిరెడ్డి నాగరాజు, పలువురు నాయకులు సర్పంచ్ అచ్చిబాబును ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. సర్పంచ్ తండ్రి చంటియ్య మృతి చెందడం బాధాకరమన్నారు.

పింఛను లబ్ధిదారుల వివరాల తనిఖీ

ప్రజాశక్తి-నిడదవోలు

మండలంలోని తాడిమళ్లలో 453 మంది సామాజిక పింఛన్ల లబ్ధిదారులకు సంబంధించిన వివరాలను అధికారుల బృందం తనిఖీ చేపట్టింది. కొందరు అనర్హులు సామాజిక పింఛన్లు అనర్హులు పొందుతున్నారని భావించిన రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా తొలి విడతలో తాడిమళ్ల సచివాలయ పరిధిలో తనిఖీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో సోమవారం 285 పింఛన్లను రీ వెరిఫికేషన్ చేశారు. 13 అంశాలకు సంబంధించి తనిఖీ బందం వివరాలు అడిగి యాప్‌లో నమోదు చేయడంతో పింఛన్లు తొలగిస్తారేమోనని లబ్ధిదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. పెన్షన్ల తనిఖీని డిఆర్‌డిఎ పీడీ ఎన్‌వివిఎస్ మూర్తి, కొవ్వూరు డిఎల్‌డిఒ ఎ.శివారెడ్డి, ఎంపిడిఒ డి.లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి టి.గోపాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు పర్యవేక్షించారు.

ఇసుక ర్యాంప్ ప్రారంభం

ప్రజాశక్తి-పెరవలి

మండలంలోని తీపర్రు ఇసుక రీచ్‌ను కాకినాడ, పశ్చిమ గోదావరి జిల్లాలకు కేటాయించారు ఇసుక ర్యాంపులో బ్యారేజ్ నుండి వదిలిన గోదావరి నీరు రావడంతో గత 15 రోజులుగా రాంప్ మూతపడింది. సోమవారం ఇసుక ర్యాంపు తిరిగి ప్రారంభించారు. రెండు స్టాక్ పాయింట్‌లలో సోమవారం ఇసుక నిలువ చేసి మంగళవారం నుంచి ఉచిత ఇసుక ఎగుమతులు ప్రారంభిస్తున్నట్టు తహశీల్దారు డి.అచ్యుతకుమారి తెలిపారు.

IN THE HON'BLE COURT OF THE III ADDL. CHIEF JUDICIAL MAGISTRATE AT GAJUWAKA
C.C.No. 523 / 2019

Between:
Medisetti Sreenu ... Complainant
And:
Pampana Naga Vara Prasad & Another ... Accused

NOTICE TO THE ACCUSED

To,
Pampana Naga Vara Prasad
S/o. Satyanarayana Hindu, aged 37 years, D.No. 39-20-59/3, Maddilapalem, Visakhapatnam.

పైన తెలిపిన చిరునామాను ఫిర్యాదు దారుణకు ఇచ్చి మీరు ప్రస్తుతం రాజమండ్రి తూర్పు గోదావరి జిల్లాలో నివసిస్తూ ఉన్నట్టులుగా తెలియవచ్చినది.

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన కేసులో మీరు మొదటి ముద్దాయి అయి వున్నారు. పై కేసును **తేది: 17-12-2024న** మీ హాజరు కొరకు శ్రీకోర్టు వారు వాయిదా వేసియున్నారు. కావున ఆరోజున మీరు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా గాని హాజరుకావాల్సినదిగా కోరడము అయినది. లేనియెడల పై కేసులో మీ పరోక్షమున మీ పైన చర్య తీసుకొనగలరని తెలియచేయడమైనది.

(By Order of the Court)
B.PRABHAKARA RAO
P.VANI ESWARI
Advocates, 13-9-2, B.C.Road, Gajuwaka, Visakhapatnam-26
Cell : 9848096161

CHANGE OF NAME

I, VIPPARTHI TULASI TANUJA BAI, W/o. Vipparthi Vishnu Kumar, D.No. 22-5-18, Veerabhadrapuram, Rajahmundry Urban, E.G.Distrct, PIN: 533105, A.P. I have changed my name from **BONDILI TULASI TANUJA BHAI** (Old Name) to **VIPPARTHI TULASI TANUJA BAI** (New Name). Hence forth lam being called **VIPPARTHI TULASI TANUJA BAI,** W/o. Vipparthi Vishnu Kumar, for all purpose.

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,రాజమహేంద్రవరం
H.M.O.P.80/2024

Between:-
Gudupu @ Osuri Madhavi, w/o Yuvaraju, D/o Osuri Venkata Ramana, Hindu, aged 25 Years, House Wile R/o D.No.2-124, Society Street, Veeravaram Village, Kadiyam Mandal.
...Petitioner
And
Gudupu Yuvaraju, S/o Durga Prasad, Hindu, aged 26 Years, Employee, R/o D.No./2-151, Society Street, Veeravaram Village, Kadiyam Mandal
... Respondent

పై నంబరు పిటిషన్ లో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది.**06-01-2025** సం॥రం తేది ఉదయం**10.30.** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **దాసరి సంజయ్ గుప్త**
9-12-2024 అడ్వకేట్,రాజమండ్రి

ప్రకటన
మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా 9వ అడిషనలు జిల్లా జడ్జి, రాజమహేంద్రవరంలో
A.S. No. 42/2024

Between:
Saladi Swamy Naidu, S/o. Veerabhadra Rao, Cheyyeru, Amalapuram
...Appellant
AND
Uppuluri Venkata Satyanarayana and Others *...Respondents*

R-1: Uppuluri Venkata Satyanarayana, S/o. Subbarao, D.No. 80-24-11/1, 1st Street, Jayasree Gardens, A.V.Appa Rao Road, Rajamahendravaram.

పై నెంబరు అప్పీలు R1 హాజరు నిమిత్తం దివి. 23-12-2024నకు వాయిదా అయియున్నది. సదరు అప్పీలు విషయమై R1 కు ఏమైనా ఆక్షేపణలున్న ఎడల వారు **దివి. 23-12-2024వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** స్వయముగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై శ్రీ కోర్టు వార్కి మనవి చేసుకొనవలెను. లేని ఎడల శ్రీ కోర్టు వారిచే Exparty Orders Pass కాబడును.

CH.PRABHAKAR RAO
రాజమహేంద్రవరం Advocate
19-11-2024 Rajamahendravaram

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No.551/2024 in O.S.No.121/2017

Between:
Smt. Dhanekula Sailaja, W/o. Nagendra Babu, Yanamalakuduru, Penamaluru Mandal, Krishna District ...Petitioner/Plaintiff
and
1) **Satyadevara Basavayya,** S/o (late) Sathiyya and 6 others
7) **Sigatapu Varalakshmi**, W/o (late) Lovaraju, D.No.2-246, Simhadri Nagar, Near Kakinada Public School, Valasapakala, Kakinada.
8) **Sigatapu Hemanadh Sai Krishna**, S/o (late) Lovaraju, 14 yrs, Valasapakala, Kakinada.
9) **Sigatapu Hari Chandana Sailakshmi**, D/o (late) Lovaraju, 12 yrs, Valasapakala, Kakinada.
(8 & 9 are being minors Represented by their mother as Natural guardian Sigatapu Varalakshmi)
...7 to 9Respondents/Defendants

శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం 7 to 9 Respondents/Defendants అయిన మీకు (లేటు) సిగటాపు లోవరాజు గారి వారసులుగా మిమ్ములను పార్టీలుగా చేర్చుటకు దాఖలు చేసిన L.R. పిటిషన్‌లో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీచేసి యున్నప్పటికీ మీరు తీసుకుని యుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు **17-12-2024** సం॥రం తేదీ నాటికి వాయిదా వేసి యున్నారు. సదరు దినమున ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి, మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొన వచ్చును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకినాడ ది.07-12-24
అద్దేపల్లి మురళీధర్
పిటిషనర్ తరపు అడ్వకేట్, ప్రతాప్‌నగర్
కాకినాడ, సెల్: 9849170270

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No.550/2024 in O.S.No.121/2017

Between:
Smt. Dhanekula Sailaja, W/o. Nagendra Babu, Yanamalakuduru, Penamaluru Mandal, Krishna District ...Petitioner/Plaintiff
and
1) **Satyadevara Basavayya,** S/o (late) Sathiyya and 6 others
7) **Sigatapu Varalakshmi**, W/o (late) Lovaraju, D.No.2-246, Simhadri Nagar, Near Kakinada Public School, Valasapakala, Kakinada.
8) **Sigatapu Hemanadh Sai Krishna**, S/o (late) Lovaraju, 14 yrs, Valasapakala, Kakinada.
9) **Sigatapu Hari Chandana Sailakshmi**, D/o (late) Lovaraju, 12 yrs, Valasapakala, Kakinada.
(8 & 9 are being minors Represented by their mother as Natural guardian Sigatapu Varalakshmi)
...7 to 9Respondents/Defendants

శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం 7 to 9 Respondents/Defendants అయిన మీకు (లేటు) సిగటాపు లోవరాజు గారి వారసులుగా మిమ్ములను పార్టీలుగా చేర్చుటకు జరిగిన Abatementను set-aside చేయమని దాఖలు చేసిన పిటిషన్‌లో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీచేసి యున్నప్పటికీ మీరు తీసుకుని యుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు **17-12-2024** సం॥రం తేదీ నాటికి వాయిదా వేసి యున్నారు. సదరు దినమున ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి, మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొన వచ్చును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకినాడ ది.07-12-24
అద్దేపల్లి మురళీధర్
పిటిషనర్ తరపు అడ్వకేట్, ప్రతాప్‌నగర్
కాకినాడ, సెల్: 9849170270

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A. No.549/2024 in O.S.No.121/2017

Between:
Smt. Dhanekula Sailaja, W/o. Nagendra Babu, Yanamalakuduru, Penamaluru Mandal, Krishna District ...Petitioner/Plaintiff
and
1) **Satyadevara Basavayya,** S/o (late) Sathiyya and 6 others
7) **Sigatapu Varalakshmi**, W/o (late) Lovaraju, D.No.2-246, Simhadri Nagar, Near Kakinada Public School, Valasapakala, Kakinada.
8) **Sigatapu Hemanadh Sai Krishna**, S/o (late) Lovaraju, 14 yrs, Valasapakala, Kakinada.
9) **Sigatapu Hari Chandana Sailakshmi**, D/o (late) Lovaraju, 12 yrs, Valasapakala, Kakinada.
(8 & 9 are being minors Represented by their mother as Natural guardian Sigatapu Varalakshmi)
...7 to 9Respondents/Defendants

శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం 7 to 9 Respondents/Defendants అయిన మీకు (లేటు) సిగటాపు లోవరాజు గారి వారసులుగా మిమ్ములను పార్టీలుగా చేర్చుటకు జరిగిన ఆలస్యమును Condone చెయ్యమని దాఖలు చేసిన పిటిషన్‌లో శ్రీ కోర్టువారు మీకు ఎన్నిసార్లు నోటీసులు జారీచేసి యున్నప్పటికీ మీరు తీసుకుని యుండలేదు. కావున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టువారు **17-12-2024** సం॥రం తేదీ నాటికి వాయిదా వేసి యున్నారు. సదరు దినమున ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి, మీకు ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొన వచ్చును. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

కాకినాడ ది.07-12-24
అద్దేపల్లి మురళీధర్
పిటిషనర్ తరపు అడ్వకేట్, ప్రతాప్‌నగర్
కాకినాడ, సెల్: 9849170270

మహారాజశ్రీ 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, కొవ్వూరు, తూ॥గో॥జిల్లా (పశ్చిమగోదావరి జిల్లా)
I.A. No. 120/2024
I.A. No. 121/2024 in
O.S. No. 93/2015

Between:
1. Guda Sitarama Anjaneyulu and Others -వాదులు
AND
1. Guda Venkata Ramana Sitarama Anjaneyulu and Others
-ప్రతివాదులు

పై నెంబరు దావాలో I.A. No. 120/2024 లో యిందలి ప్రతివదులు అయిన **ఆర్-11: ముల్లంకి సాలమ్‌రాజు, ఆర్-12: శ్రీమతి ముల్లంగి సక్కుబాయి, ఆర్-14: బూరుగుపల్లి రాధానాధా రఘుదేవ ఆనంద్‌ప్రసాద్, ఆర్-17: శ్రీమతి పెందుర్తి భారతి, ఆర్-21: శ్రీమతి కరుటూరి లలితా భవాని, ఆర్-22: బిక్కిన రామారావు, ఆర్-23: బిక్కిన సాయికృష్ణ** మరియు పై నంబరు దావాలోని I.A. No. 121/2024 లో యిందలి ప్రతివాదులు అయిన **ఆర్-11: ముల్లంగి సాలమ్‌రాజు, ఆర్-12: శ్రీమతి ముల్లంగి సక్కుబాయి, ఆర్-14: బూరుగుపల్లి రాధా నాధా రఘుదేవ ఆనంద్‌ప్రసాద్, ఆర్-17: శ్రీమతి పెందుర్తి భారతి, ఆర్-21: శ్రీమతి కరుటూరి లలితా భవాని, ఆర్-22: బిక్కిన రామారావు, ఆర్-23: బిక్కిన సాయికృష్ణ, ఆర్-26: యేలేటి ప్రకాశం**

పైన ఉదహరించిన రెండు I.A.లలోను ప్రతివాదులుకు నోటీసుల పంపించినను కావాలని కాలయాపన చేస్తూ తిరస్కరిస్తున్నాఉ. అందువలన పైన రెండు I.A.లలోని ఉదహరించిన ప్రతివాదులు **ది. 9-1-2025న గం॥ 10.30 ని॥లకు** శ్రీ వారి కోర్టు ముందల మీరు స్వయముగా గాని, లేదా మీరు మీ లాయరు గారి ద్వారా గాని హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎం.డి.ప్రసాద్
వాదులు తరపున లాయరు
ప్రదేశము: కొవ్వూరు అడ్వకేటు, కొవ్వూరు
తేది: 5-12-2024 సెల్: 9440596157